విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 16, డిసెంబర్ 2022

జాతీయ బేస్‌బాల్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బాలికల జాతీయ స్థాయి బేస్‌బాల్ క్రీడాకారులకు శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమయ్యాయి.జిల్లా బేస్‌బాల్ సంఘం చైర్మను,వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ప్రత్యేక శిక్షణ తీసుకొని ప్రతిభ కనబరచి మన రాష్ట్రానికి పేరు,ప్రతిష్ఠలు తీసుకరావాలన్నారు.ప్రతి ఒక్కరు ఎక్కువ,తక్కువ అని తేడా లేకుండా క్రీడా స్ఫూర్తితో మసలుకోవాలన్నారు. అనంతరం జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు రమణ,కార్యదర్శి సుబ్బయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 16 మంది క్రీడాకారిణిలకు పది రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు.శిక్షణ లో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 26 నుంచి కేరళ రాష్ట్రంలోని కొల్లం లో జరిగే జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలలో ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.ఈ శిక్షణ లో పాల్గొనే క్రీడాకారులకు బోజన వసతి తోపాటు,రూ 50 వేల క్రీడా సామాగ్రిని,క్రీడా దుస్తులు,బూట్లు అందజేసిన జిల్లా బేస్‌బాల్ సంఘం చైర్మను బాబులాల్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమం లో హెచ్ఎం కోటయ్య,పిడి దాదాపీర్,విద్యా కమిటీ చైర్మను అబ్దుల్లా,వివిధ జిల్లాల బేస్‌బాల్ సంఘం అధ్యక్షులు,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తుపాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ విజిలెన్స్ తనిఖీల్లో ఆళ్లగడ్డ పట్టణంలో 850 ప్యాకెట్లకు పైగా రేషన్ బియ్యం దొరకడం చూస్తుంటే ఇది పథకం ప్రకారమే వైకాపా నాయకులు చేస్తున్నారని అర్థమవుతుందన్నారు.. వైకాపా నాయకుల అనుచరులే రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్నారని, సాక్షాత్తు వైకాపా కౌన్సిలరే రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్నారని, పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ అవినీతి దందాకు పూర్తి బాధ్యత ఎమ్మెల్యే వహించాలని, ఇందుకు ఆయన సమాధానం చెప్పాలని భూమా కిషోర్ రెడ్డి ప్రశ్నించారు.

నియోజకవర్గంలో ప్రతిదీ ఎమ్మెల్యే కనుసన ల్లోనే జరుగుతుందన్నారు. ఇసుక, ఎర్రమట్టి అన్ని దాన్లోనూ వైకాపాకు చెందిన వారే దందా చేస్తున్నారన్నారు. వేసిన రోడ్లే వేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో అభివృద్ధి ఎక్కడ జరిగిందంటే ఎమ్మెల్యే స్వగ్రామమైన ఎర్రగుడి దిన్నె లోని ఆయన ప్యాలెస్, ప్యాలెస్ వరకు రోడ్లు తప్ప మరి ఎక్కడ అభివృద్ధి జరగలేదనీ ఆయన ఆరోపించారు. అకాల వర్షాలతో రైతులకు పంట నష్టం జరిగిందని నష్టపోయిన రైతాంగానికి న్యాయం చేసే విధంగా ఎమ్మెల్యే దృష్టి సారించాలన్నారు. గడపగడపకు వెళ్తున్న ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలు పట్టడం లేదని ఆయన విమర్శించారు. ఆళ్లగడ్డ పట్టణంలో కొత్త ఆసుపత్రి నిర్మాణం జరుగుతూనే ఉందని భూమా కిషోర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటికీ అత్యవసర చికిత్సలకు నంద్యాల, కర్నూలు ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరాలు నెలకొని ఉన్నాయని ఆళ్ల గడ్డ ఆసుపత్రిలో పూర్తి వసతులు ఏర్పాటు అయ్యేది ఎన్నడని ఆయన ప్రశ్నించారు. తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : ప్రతి విద్యార్థి వైజ్ఞానిక దృక్పథం పట్ల అవగాహన పెంచుకోవాలని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల యందు మండల విద్యాశాఖ అధికారి జిలాని భాష అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన వేదికలో ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మం డల కన్వీనర్ అంబటి గురివి రెడ్డిలు పాల్గొన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను ఆయన వీక్షించి అభినందించారు. విద్యార్థులు తమ అభిరుచికి తగినట్టు శాస్త్రీయ రంగాలను ఎంచుకొని రాణించాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా విద్యకు అధిక ప్రాంత ఇస్తున్నారని అందులో భాగంగా నాడు నేడు పనులు చేపట్టి పాఠశాలలను అభివృద్ధి పరిచి మౌలిక వసతులను కల్పించారని తెలిపారు. విద్యా దీవెన,విద్యా కానుక లాంటి పథకాలలో భాగంగా విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడంతోపాటు,ట్యాబులను అందిస్తున్నారనితెలిపారు.ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, వైవిఎస్ నారాయణరెడ్డి,ఆయా పాఠశాల సైన్స్ టీచర్లు,ఎమ్మార్సీ సిబ్బంది కాంతారావు సిఆర్పి కమల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శబరిమలై యాత్రకు బయలుదేరిన చైర్మన్

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి టెంపుల్ లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన అయ్యప్ప మాల ధరించి 41రోజులు పూర్తి కావడంతో భక్తిశ్రద్ధలతో ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండాకఠిన నిబంధనలు పాటిస్తూ ఇరుముడి సమర్పించుదానికి శబరిమలై మణికంఠ స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లడం జరిగింది. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, కౌన్సిలర్స్ అబ్దుల్ రావుఫ్, అశోక్, లాలూ ప్రసాద్, వైసీపీ నాయకులు రవి, శ్రీను, మధుసూదన్ రెడ్డి, రమేష్, శాలి భాష, మధు, సూర్య రెడ్డి, జయన్న, పాల్గొన్నారు.

నంద్యాలలో చెంత నీరున్నా ప్రజలకు చింతే?

విశాలాంధ్ర - నంద్యాల : 100 ఏళ్లకు పైగా చరిత్ర వున్న నంద్యాల

మున్సిపాలిటీలో చెంతనే నీరున్నా ప్రజల చింత తీరడం లేదని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా విమర్శించారు. టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా నంద్యాల 10వ వార్డులో భూమా బ్రహ్మానందరెడ్డి అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 10వ వార్డు టీడీపీ నేతలు, కార్యకర్తలు భూమా, ఫిరోజ్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం భూమా, ఫిరోజ్ లు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలు, టీడీపీ నేతలు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, గోవిందు నాయుడు, అమీర్, ఇలీయాస్, జీయా, ఆలి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండండి

విశాలాంధ్ర-అవుకు : ప్రజలు క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలి అని

ఉప్పలపాడు పీహెచ్సీ వైద్యులు వినోద్ కుమార్, యమునలు తెలిపారు. గురువారం మండలంలోని రామాపురం, చెర్లోపల్లి, అవుకు గ్రామాలలో జిల్లా క్షయ వ్యాధి నివారణ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న స్వచ్ఛంద సేవా భారతి మొబైల్ ఎక్సరే ప్లాంట్ వెహికల్ ద్వారా ఉప్పలపాడు పీహెచ్సీ వైద్యులు వినోద్‌కుమార్, యమునాలు క్షయ వ్యాధి అనుమానితులకు ఎక్సరే మరియు గళ్ళ పరీక్షలను నిర్వహించారు. రామాపురం, చర్లోపల్లి, అవుకు సచివాలయాల పరిధిలోని 232 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. టిబి సూపర్వైజర్లు ఇమ్రాన్ భాష, నరసింహులు, ఎంఎల్‌పి హెచ్‌లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభం

విశాలాంధ్ర - పగిద్యాల : మండల కేంద్రమైన పగిదాల ట్యాంకుబడి పాఠశాల నందు ఉచిత లేజర్ కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ శేషన్న గురువారం ప్రారంభించారు. శాంతి రాం వైద్యశాలకు చెందిన కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ చిన్నమ్మ ఆధ్వర్యంలో ఉచిత లేజర్ కంటి వైద్య శిబిరము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అనేకమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంట్లో శుక్లమ్ ఉన్నవారికి చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు రెఫర్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, రాఘవాచారి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సర్పంచ్‌ల శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న సర్పంచ్ ల శిక్షణ శిబిరం గురువారం తో ముగిసినట్టు ఎంపిడిఓ సుబ్రమణ్యం తెలిపారు.ఎంపీపీ అధ్యక్షతన జరిగిన శిక్షణ శిబిరం లో తహసిల్దార్ షేక్ మొహిద్దిన్, గృహ నిర్మాణ శాఖ ఏయి అహ్మద్‌బాషా, ఆర్‌డబ్ల్యు ఎస్ ఏయి ఆచారి, వ్యవసాయ శాఖ ఏయి సుధాకర్,ఉపాధి,హామీ,పంచాయితీ రాజ్,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామ పంచాయతీ ఇఓలు సెక్రెటరీలు పాల్గొన్నారు. స్థానిక పరిపాలన అభివృద్ధి,ప్రభుత్వ నిధుల సద్వినియోగం తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపిడిఓ సూచించారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే ఆర్థర్

విశాలాంధ్ర-నందికొట్కూరు : పట్టణంలోని 25వ వార్డుకు చెందిన అనురాధకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయినటువంటి రూ2,70,000 ల చెక్కును గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ నేరుగా లబ్ధిదారున్ని ఇంటికి వెళ్లి అందజేసి తన మానవత్వం చాటుకున్నారు. జగనన్న ప్రభుత్వంలోనవరత్నాలలో మంజూరు అయినటువంటి పథకాలను నిరుపేదల ఇంటికి వెళ్లి నేరుగా అంది స్తున్నటువంటి ఎమ్మెల్యే ఆర్థర్‌కు చుట్టుపక్కల వాళ్ళు చూసి ఇలాంటి మంచి ఎమ్మెల్యేను రాష్ట్రంలో ఎక్కడ చూడలేదని హర్షం వ్యక్తం చేశారు. వైసిపి నాయ కులు దేశీట్టి శ్రీనివాసులు,రిటైర్డ్ ఎస్సై జాన్,ముజీబు, పటాన్ రసూల్ ఖాన్, వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాసులునాయుడు, హబీబ్, అబ్బాస్ పాల్గొన్నారు.

అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఎంపికైన రైతు బిడ్డ

విశాలాంధ్ర - అవుకు : కొండమీది గ్రామాల్లో ఒకటైన కునుకుంట్ల గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన రైతుబిడ్డ అంచలంచలుగా ఎదిగి రాష్ట్రపతి అవార్డును అందుకోవడమే గాక అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యాడు .గూడాల జనార్దన్ రెడ్డి. కునుకుంట్ల గ్రామానికి చెందిన గూడాల కంబిరెడ్డి, రామేశ్వరమ్మ దంపతుల కుమారుడే గూడాల జనార్దన్ రెడ్డి. 2015 వ సంవత్సరంలో అప్పటి భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా ఉత్తమ ప్రెసిడెంట్ ఇన్స్పైర్డ్ టీచర్ అవార్డు ను అందుకొని కునుకుంట్ల గ్రామ పేరును ఢిల్లీలో వినిపించాడు. కేంద్రీయ విశ్వ విద్యాలయం కర్ణాటకలో(గుల్బర్గా) అసోసియేట్ ప్రొఫెసర్ గా ఎంపికై నేడు బాధ్యతలు చేపట్టనున్నారు.ఈయన చేతుల మీదుగా నలుగురి విద్యార్థులకు పీహెచ్డీ డిగ్రీ పట్టాలు ఇచ్చారు.దాదాపు 70 దాకా అంతర్జాతీయ పరిశోధన పత్రాలు తయారుచేసి ప్రచురించి, (గణిత శాస్త్రములో) తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని నేటి యువతకు ఆదర్శంగా నిలిచి,ప్రజల మన్ననలు పొందుతున్నాడు.ఆయన చరవాణిలో మాట్లాడుతూ నాతః విజయానికి తల్లిదండ్రులు, అన్న మధుసూదన్ రెడ్డి వదిన సరిత,భార్య లక్ష్మీ మృదుల మరియు బంధుమిత్రుల సహాయ సహకారాలతోనే ఈ విజ యాన్ని సాధించానన్నారు.ఓ చిన్న గ్రామంలో పుట్టి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనే దృఢ సంకల్పంతోనే ముందుకెళ్లానని, విజయాలకు పేదరికం అడ్డు కాదని,ధైర్యంగా ముందుకెళ్తే ఏదైనా సాధించవచ్చునన్నారు.తమ గ్రామానికి మంచి పేరు తెచ్చిన ఈయన్ని గూడాల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కొండమీది గ్రామాల ప్రజలు అభినందించారు.

రబీ సీజన్లో వేసిన పంటల రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : ఇటీవల కురిసిన వర్షాల వల్ల రైతులు వేసిన వరి, మినుము మరియు మిరప పంటలు అకాల వర్షాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని నంద్యాల మండలం మిట్నాల గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు పరదేశి కరుణాకర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణములో నందు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండుస్ తుఫాన్ వల్ల వేసిన పంటలు చేతికి రాకపోగా తుఫాను వల్ల కురిసిన వర్షాలతో వేసిన పంటలకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపో యిన రైతులను ఆదుకొని వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రధానంగా గత వారం రోజుల నుండి వర్షాలు కురవడంతో రబీ సీజన్లో వేసిన పంటలు దెబ్బ తిన్నాయని అందువల్ల ప్రభుత్వం వారు నష్టపోయిన పంటలను పరిశీలించి అర్హులైన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అలాగే ప్రస్తుతము వేసిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈసమావేశ కార్యక్రమంలో మిట్నాల గ్రామానికి చెందిన వ్యవసాయ రైతులు కొప్పెర చంద్ర వరప్రసాద్, కల్లూరు మద్దిలేటిలు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల నాటక, సాహితీ ఉత్సవాలు

విశాలాంధ్ర - నంద్యాల : అజో విభో కందాళం ఫౌండేషన్, నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ సంయుక్త నిర్వహణలో 30వ వార్షిక తెలుగు రాష్ట్రాల నాటక, సాహితీ సాంస్కృతిక ఉత్సవం జనవరి 5నుండి 8 తేదీలలో నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మధుమణి నర్సింగ్ హెూమ్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నిర్వాహక కమిటీ గౌరవ చైర్మన్,కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, నిర్వాహక చైర్మన్, కళారాధన ప్రధాన కార్యదర్శి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, కమిటీ కన్వీనర్ మూర్తి, ఫౌండేషన్ ప్రతినిధి రామకోటేశ్వరరావు, కళారాధన నాటక విభాగ కార్యదర్శి ప్రసాద్ ఉత్సవాల వివరాలు తెలిపారు. జనవరి 5, 6, 7 తేదీల్లో సాయంత్రం 6 గంటల నుండి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రత్యేక పరిశీలనలో ఎంపిక చేసిన ఏడు సాంఘిక నాటికల ప్రదర్శనలుంటాయన్నారు.నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, చైర్మన్ మాబున్నీసా,కమిషనర్ రవిచంద్ర రెడ్డి, డాక్టర్ రామకృష్ణారెడ్డి ,డాక్టర్ దస్తగిరి రెడ్డి, తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. నిర్వాహక కమిటీ సభ్యులు ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, రవి ప్రకాష్, శ్రీకాంత్, భవనాసి నాగ మహేష్, కసెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర - డోన్ : ఏపీ రైతు సంఘం నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం 16వ తేదీ డోన్ పట్టణంలో నక్కి రామన్న భవనంలో 11గంటలకు జరుగుతుందని ఈ సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఓబులాపురం నారాయణ,కార్యదర్శి సుధాకర్,నాయకులు దస్తగిరి, లక్ష్మణులు రైతులకు పిలుపునిచ్చారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండుస్ తుఫాన్,అధిక వర్షాల వల్ల రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదన్నారు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.డోన్, ప్యాపిలి,బేతంచెర్ల మండలాలకు వేరుశనగ,కంది, ఆముదం పంటలకు పూర్తిగా దెబ్బతిన్నా యని, నంద్యాల,గోస్పాడు, మహానంది,ఆళ్లగడ్డ, నందికొట్కూరు, ఆత్మకూరు ప్రాంతాలలో పత్తి పంటలు దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే పరిశీలన చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.వీవీ.ప్రసాద్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడులు అతిథులకు హాజరవుతున్నారు. కావున అధిక సంఖ్యలో రైతుల పాల్గొని జిల్లా సమావేశాని జయప్రదం చేయాలని వారు కోరారు.

జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని ఆవులభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం

నందు జిల్లా స్థాయి అండర్ -17 మరియు అండర్ 14 -బాలబాలికల టైక్వాండో ఎంపిక పోటీలు నిర్వహించారు. తైక్వాండో రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏపీ రెడ్డి, నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పివి.రమణారెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడాస్ఫూర్తి తో ఆడాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి దండే నాగరాజు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ పట్టణంలో స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలు జరవడం గర్వకారణమన్నారు. జాతీయ రెఫరీలు అఖిల్ ,మహేష్ టోర్నమెంట్ నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, దేవేంద్ర, నరసింహ, శ్రీధర్, బాబు ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు నందు, వెంకట్, రవి తో పాటు 300 మంది విద్యార్థులు, విద్యార్థునులు పాల్గోన్నారు.

సమస్య పరిష్కారం కోసం నిరాహార దీక్ష

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : వైకాపా ప్రభుత్వ విధానాలతోనే నాపరాల పరిశ్రమ సంక్షోభంలోకి కురుకుపోయిందని బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆరోపించారు. గని కార్మికులు,యజమానులు,స్లాబ్ పాలిష్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రాక్టర్, లారీల కార్మికులు,యజమానులు అందరూ నష్టాల పాల వుతూ అప్పుల ఊబిలోకి వెళ్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ధ్వజమెత్తారు.గురువారం మండలంలోని బంధార్లపల్లి రాయల్టీ చెక్ పోస్ట్ ఎదురుగా నాపరాయి పరిశ్రమ సమస్యలపై ఒకరోజు నిరాహార దీక్ష టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన చేపట్టారు. కోర్టు అనుమతితో ఐదు గంటలు నిరాహార దీక్ష చేసి విరమించారు.ఉదయం అంకిరెడ్డిపల్లి కి చేరుకుని అక్కడినుండి మండల టిడిపి అధ్యక్షుడు మూలేరామేశ్వర్ రెడ్డి, నాయకులు నంద్యాల రామేశ్వర రెడ్డి, విఆర్ లక్ష్మీరెడ్డి, గని కార్మికులు, యజమానులు టాక్టర్ డ్రైవర్లతోభారీగా తరలివచ్చి వెంటరాగా 3కిమీ పాదయాత్ర చేసి రాయాల్టీ చెక్పోస్ట్ ఎదురుగా దీక్షస్థలికి చేరుకున్నారు. మాజీ మంత్రి ఎండి ఫరూక్, డోన్ నియోజకవర్గ ఇన్చార్జి ధర్మారం సుబ్బారెడ్డి, మాజీ జెడ్పీ

చైర్మన్ మల్లెల రాజశేఖర్, ఐవి పకీర రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునెడ్డి,తదితర నాయకులు తరలివచ్చి బీసీకి సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. టిడిపి నాయకులు గొంగటి హుస్సేన్ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి,బెలుం హుస్సేనయ్య, నంద్యాల ప్రసాద్,వివేక్ రెడ్డి,కోటపాడు శివరామిరెడ్డి, అందే రాము,గోపాల్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి,రవి శంకర్ రెడ్డి,ఇటిక్యాల శివారెడ్డి, బందర్లపల్లి కేశవ్,బొట్టు స్వామి,భాస్కర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆయా గ్రామాల గని కార్మికులు, కూలీలు, యజమానులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలో పార్టీలకతీతంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో సంక్షేమ పథకాలు అమలు చేపడుతున్నామని నగర పంచాయతీ చైర్మన్ సీ.హెచ్. చలం రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి,సీనియర్ నాయకుడు బాబుల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ మాట్లాడుతూ పట్టణంలో రాబోయే రోజుల్లో ఇంటింటికి రక్షిత మంచినీటి కుళాయి,సి.సి.రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థలో మార్పులు, అత్యాధునిక స్థాయిలో కరెంటు స్తంభాలు, వీధి లైట్లు,అయ్యల చెరువు నుండి కస్తూరిభా స్కూల్ వరకు నాలుగు లైన్ల రహదారి,సుందరీకరణ పనులతో అభివృద్ధిని పరిగెత్తిస్తున్నామని ఆయన అన్నారు. నాగరాజు, వైసీపీ జిల్లా మైనార్టీ నాయకులు ముర్తుజా వలి,వైస్ ఖాజా, మధు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

12 గంటలైనా తెరుచుకోని సచివాలయ తలుపులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని తోళ్ళ మడుగు గ్రామ సచివాలయ తలుపులు గురువారం మధ్యాహ్నం 12 గంటలైన తెరుచుకోలేదు. గ్రామ సచివాల అధికారులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం సచివాలయ పరిధిలో తోళ్లమడుగు,ఉమ్మాయిపల్లి,కోరుమానిపల్లి, అబ్దుల్లాపురం గ్రామాలు ఉన్నాయి. గ్రామాల ప్రజలు సమస్యల పరిష్కారం కోసం, సమస్యలను విన్నవించేందుకు వెళ్తే నిరాశే ఎదురవుతున్నది.తోలమడుగు గ్రామ సచివాలయం మారుమూలా ప్రాంతంలో ఉండడంతో ఉన్నత అధికారుల పర్యవేక్షణ కూడా అంతంత మాత్రమే ఉన్నది. గ్రామ స్వరాజ్యాన్ని తలపించేలా గ్రామ సచివాలయలను నెలకొల్పామని పాలకులు చెబుతున్న క్షేత్రస్థాయిలో కనవడడం లేదు.కొన్ని నెలల కిందటే ఇదే సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చిన మార్పు రాకపోవడం గమనార్హం.

గ్రామాల అభివృద్ధికి పాటు పడాలి

విశాలాంధ్ర - వెలుగోడు : గ్రామాల్లో పారిశుధ్యం,పరిశుభ్రత పై దృష్టి పెట్టా లని ఎంపీపీ లాలం రమేష్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్య లయంలో మండల స్థాయి అధికారులకు,కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి, వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలకు, విఓఎల్‌లకు, గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఐక్యరాజ్య సమితి రూపొందించిన లక్ష్యాలను వర్గీకరించి, గ్రామ అవసరాలను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో వచ్చే సంవత్సరం నీరు, రోడ్లు, డ్రైనేజి, పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య, వైద్యం ప్రా ధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎంపిడిఓ అమానుల్లా,ఈ ఓఆర్డీ వెంకట రెడ్డి,జెడ్పీకోఆప్షన్ సభ్యులు సులేమాన్ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పాణ్యం : మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు 105 రోజులకు గాను 23 లక్షల 82 వేల 172 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణ తెలిపారు. ఆలయ ఈవో రామకృష్ణ మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీ ఆలయ అధికారులు గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో లెక్కింపులు నిర్వహించడం జరిగింది. 105 రోజులకు గాను 23,82,172 రూపాయలు, బంగారం 9 గ్రాముల 680 మిల్లీ గ్రాములు, వెండి రెండు కేజీల 22 గ్రాములు వచ్చిందన్నారు. నగదును నందివర్గం ఏపీజీబీ గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి,అర్చకులు కిట్టయ్య స్వామి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి,బంగారయ్య,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : నవరత్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 21,22,23 వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే శిల్పాకు పూలమాలతో స్వాగతం పలికారు.శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు రషీద్,వైస్ చైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు వాల్మీకి హరిప్రసాద్,పార్వతి, శంకర్, సుల్తాన్,విజయ్ చౌదరి, మారుబోతుల విజయకుమార్,గౌస్‌లాజం,రంగ స్వామి, ప్రకాష్,యూనిస్, కలిముల్లా, తిమ్మయ్య, తిమోతి, వరాల మాలిక్, మహబూబ్ బాషా, బైరాపురం మహబూబ్ బాషా,వైసీపీ పట్టణ అధ్యక్షులు అంజాద్‌అలీ, కమిషనర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పంటలో సిద్దాపురం చెరువు నీరు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : మండలంలోని సిద్దాపురం చెరువు పెద్ద తుం దగ్గర రాడ్డు విరిగిపోయి నీళ్లన్నీ వృధాగా పోతున్నాయి ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంత రైతులు వాపోతున్నారు. ఏ క్షణానైనా నిర్లక్ష్యం చేస్తే సిద్దాపురం చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామీణ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. నీరు వృధాగా పోతుండడంతో రైతులు సాగుచేసిన పంట పొలాలు నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-గడ్డివేముల : విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా

ఎప్పుడైతే ఉంటారో అప్పుడే చదువుల్లో రాణిస్తారని జిందాల్ సి ఎస్ ఆర్ రవికుమార్ అన్నారు. గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 16,17 తేదీల్లో జిందాల్ కంపెనీ ఆధ్వర్యంలో జరగబోతున్న మండల స్థాయి క్రీడ పోటీలకు పాల్గొంటున్న విద్యార్థులకు జిందాల్ యాజమాన్యం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం జిందాల్ సిఎస్ఆర్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ 2019సంవత్సరంలో జిందాల్ కంపెనీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభిం చారని, కరోనా కారణంగా ఈ సంవత్సరము మండల స్థాయి క్రీడ పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలలోని విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో జిందాల్ యాజమాన్యం ఈ పోటీలను నిర్వహిస్తుందని దీనితోపాటు స్పోర్ట్స్ కిట్స్, క్రీడా దుస్తులు విద్యార్థు లకు అందజేస్తున్నామన్నారు ఈ సంవత్సరం కబడ్డీ పోటీలు ఆకర్షణీయంగా ఉండబోతున్నాయన్నారు క్రీడల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులకు 15 జతల స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తామని అన్నారు అలాగే క్రీడ మైదానము జిందాల్ సహకారంతో చదును మరియు పరిశుభ్రం చేయించారని అన్నారు. పండగల జరిగే ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. వ్యాయామ ఉపాధ్యాయుడు రవికుమార్ జెఎస్డబ్ల్యు భాస్కర్ ఉపాధ్యాయులు దస్తగిరమ్మ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 16, డిసెంబర్ 2022

రైతును స్వయం నిర్ణేతగా ఏర్పాటు చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - నందవరం : రైతును స్వయం నిర్ణేతగా ఏర్పాటు చేయడమే పొలం బడి ముఖ్య ఉద్దేశం అని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ అన్నారు. గురువారం నందవరం మండలం లోని నదికైరవాడి గ్రామంలో ఏఓ స్రవంతి అధ్వర్యంలో పొలంబడి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విత్తనశుద్ధి వల్ల విత్తనం మరియు నేల ద్వారా వచ్చే పురుగులు మరియు తెగుళ్ళ నుండి పంటను కాపాడుకోవచ్చని, దీనివల్ల మొలక శాతం ఎక్కువ ఉండి మొక్కల సంఖ్య కూడా పెరిగి మంచి దిగుబడిని సాధించ వచ్చని, విత్తన శుద్ధి విత్తనానికి

రక్షణ కవచంలా పనిచేయడంతో పాటు మొక్క ఆరోగ్యంగా పెరిగి, తొలిదశలో పురుగు మరియు తెగుళ్ళను ఆరికట్టి, తర్వాత దశలో పిచికారి మందులు మరియు కూలీల పై పెట్టె ఖర్చును తగ్గించుకోడానికి తోడ్పడుతుంది. పురుగు లేదా తెగుళు సోకిన తరువాత పిచికారి చేసే మందులకు అయ్యే ఖర్చులో 10% మాత్రమే విత్తనశుద్ధి కి అవుతుందని తెలిపారు. రైతులతో స్వయంగా మొలక శాతం చేపించి విత్తన శుద్ధి కూడా చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి సురేంద్ర, ప్రభావతి, గ్రామ సహాయకులు విజయ్, పెద్దకొత్తిలి, నాగులదిన్నె, గురజాల, రైతులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైనటువంటి ఎరువులు ఇవ్వాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : రైతులకు నాణ్యమైనటువంటి ఎరువులు మరియు పురుగుమందులు, విత్తనాలను రైతులకు దుకాణాదారుల యజమానులు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ దుకాణా దారులను ఆదేశించారు.గురువారం మండల కేంద్రంలోని పురుగుమందుల దుకాణాన్ని వ్యవసాయ అధికారి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో పలు రికార్డులను మరియు రిజిస్టర్లను ఆయన పరిశీలించి దుకాణ యజమానితో మాట్లాడుతూ రైతులకు ఎరువులు మరియు పురుగు మందులు అలాగే నాణ్యమైనటువంటి విత్తనాలను ఇవ్వాలని అలాగే రైతు కొన్న ప్రతిదానికి కచ్చితంగా బిల్లు ఇవ్వాలని అలా ఇవ్వనటువంటి దుకాణాదారులపై చర్యలు తీసుకుంటామని ఆయన వారికి సూచించారు. అనంతరం మండల పరిధిలోని పోలకల్ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంను ఆయన సందర్శించి ఆర్బికేలలో పని చేస్తున్నటువంటి సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన వారికి సూచించారు. వ్యవసాయ అధికారి వెంట వ్యవసాయ సిబ్బంది ఎంపిఈఓ వెంకటేశ్వర్లు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని అధికారంలోకి తీసుకురావాలి

విశాలాంధ్ర - ఆస్పరి : రానున్న రోజుల్లో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి మరల చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని ఆలూరు టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. గురువారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి ఆధ్వర్యంలో నగరూరు, బినిగేరి, చిగిలి గ్రామాలలో నిర్వహించారు. నగరూరు గ్రామంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న కోట్ల సుజాతమ్మ ను వైయస్సార్సీపి నాయకులు పాండు, మోహన్ మరికొందరు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా పనిచేసిన కోట్ల కుటుంబం నగరూరు గ్రామానికి ఏమి చేశారని కోట్ల సుజాతమ్మను నిలదీశారు. మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరాం ఈ గ్రామానికి ఏం చేశారని వైకాపా నాయకులే సమాధానం చెప్పాలని ఆమె ఎదురు ప్రశ్నించారు. దీంతో టిడిపి, వైయస్సార్సీపీ కార్యకర్తల మధ్య వాగ్విద్వాదం మాటల యుద్ధం కొనసాగింది. గ్రామ పెద్దలు కలగజేసుకుని వివాదాన్ని సద్దమణిగించారు. అనంతరం కోట్ల సుజాతమ్మ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలపై భారతం మోపుతూ దుర్మార్గపు పాలన సాగిస్తుందన్నారు. ఉప్పు, పప్పు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి గుండాలు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడగి తెలుసుకుందామని వస్తే వైసిపి గుండాలు అడ్డుకుంటారా.. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి శేషాద్రి నాయుడు, సొసైటీ మాజీ చైర్మన్ నౌనేపాటి,డైరెక్టర్ క్రిష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ వైఎస్ చైర్మన్ సలిసాహెబ్,మాజీ మండల కన్వీనర్ శ్రీనివాసులు గౌడ్,ఎంపీటీసీలు నరసప్ప,రహీంతుళ్ళ,నాయకులు తిమ్మన్న, రాజుకుమారు, సుదర్శన్,సతీష్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీలు యల్లప్ప, ఎర్రిస్వామి, రవీంద్ర, బద్రిస్వామి, శ్రీనివాసులు, నారాయణ, వెంకటేష్, ప్రభాకర్ నాయుడు,, చంద్ర, రామదాసు, శివ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన

విశాలాంధ్ర - కౌతాళం : రాష్ట్రంలో నియంతపాలన సాగుతుందని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి అన్నారు. గురువారం 'ఇదేం కర్మ ప్రజలకు" కార్యక్రమం కౌతాళంలో నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలన వైఫల్యాలపై తెలియజేసి ఎండగట్టారు. జగన్మోహన్ రెడ్డి పాలన అభివృద్ధి కంటే ప్రచారం ఎక్కువగా ఉందన్నారు. ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు అనుగుణంగా నిర్ణయాలు లేవని సొంత నిర్ణయాలతో నియంత పాలన సాగుతుందని త్వరలోనే ప్రజలు "టాటా" చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ రామిరెడ్డి, డాక్టర్ రాజానందు, మైనార్టీ నాయకుడు రహిమాన్, మంజునాథ్, గొట్టయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మొరుగ్గా హుండి ఆదాయం

విశాలాంధ్ర-దేవనకొండ : మండల పరిధిలోని గద్దెరాళ్ళ గ్రామంలో మారెమ్మ దేవాలయం హుండి ఆదాయం రూ.7.05 లక్షలు వచ్చిన్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేకర్ రెడ్డి తెలిపారు.గురువారం స్థానిక మారెమ్మ దేవాలయంలో గత పదహైదు నెలలుగా వస్తున్న హుండీ లెక్కింపు నిర్వహించిన్నట్లు రాబోయే దేవర మహోత్సవాలకు ముందుగా హుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించామన్నారు.ఆదాయం గతంలో కన్న మొరుగ్గా వచ్చిన్నట్లు ఆయన తెలిపారు.ఆలయ సిబ్బంది శ్రీనివాససులు ,ఎపిజిబి బ్యాంకు మేనేజర్ రామకృష్ణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత పెంపు

విశాలాంధ్ర - నందవరం:విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వైజ్ఞానిక ప్రదర్శనలు పెంచుతాయని మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నందవరం లో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు అరుణ ఆధ్వర్యంలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు. వాటికి సంబంధించిన వివరాలను విద్యార్థులు, గైడ్ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని, విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి, వారి ఆలోచనలకు సానపెట్టి నూతన ఆవిష్కరణలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైజ్ఞానిక ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అరుణ,పీఈ టి మహ్మద్ అనీఫ్, ఉపాధ్యాయులు రామలింగప్ప, జయన్న, యల్లప్ప, సుధాకర్, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, మల్లికార్జున, వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

రైతులకు తెలియజేయాలి

విశాలాంధ్ర -సి.బెళగల్ : మండలంలో జరుగుతున్నటువంటి ఫీల్డ్ ప్యూరీఫికేషన్ ఆఫ్ లాండ్ రికార్డ్స్ జరుగుతున్నందున జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద ఈ కార్యక్రమం జరుగుతుందని రైతులకు ఈవిషయం ఒక రోజు ముందుగానే తెలియచేయాలని తహశీల్దార్ శివశంకర్నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే గ్రామ సేవకులు భూ సర్వే జరుగుతున్నటువంటి గ్రామాల రైతులకు తెలియజేయాలని గ్రామ సేవకులకు సూచించారు. ఈ ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యక్రమం జరుగుతున్నందున గ్రామ సేవకులు రైతులకు తెలియజేసిన వెంటనేఆ రైతులందరూ తమ పొలాల దగ్గరకు వస్తే దాదాపు సమస్యలన్నీ తీరిపోతాయని ఆయన తెలిపారు.ఈ టీములో వీఆర్వో మరియు గ్రామ సర్వేయర్, ఇద్దరు గ్రామ సేవకులు ఉంటారు కాబట్టి రైతులు కచ్చితంగా మీ పొలం దగ్గర ఉండి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సి. బెలగల్ వీఆర్వో శేఖర్, వీఆర్ఏలు మరియు రైతులు పాల్గొన్నారు.

వైద్యాధికారి కోసం పడిగాపులు కాస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-హొళగుంద : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోగులు వైద్య చికిత్స కోసం వచ్చారు ,గురువారం వైద్యాధికారి తో పాటు డిప్యూటీ డిఎంహెచ్ఎంఓ వైద్యాధికారి భవనానికి తలుపులు మూసివేసి సమావేశం నడిపారు.దీనితో వైద్య చికిత్స కోసం వచ్చిన ప్రజలు పడిగాపులు కాయక తప్పలేదు పిల్లలకు జ్వరం,కాళ్లు చేతులు నొప్పులు తదితర సమస్యలు కోసం వచ్చామని వైద్యాధికారు తలుపులు మూసివేసి సమావేశంలో ఉన్నందున తాను ఏమి చేయలేము అని ప్రజలు ఆరోపించారు,ఆస్పత్రి పనివేళల్లో వైద్య చికిత్స అందించాల్సిన వైద్యాధికారులు పట్టించుకోకపోవడం వల్ల గంటలకొద్దీ నిరీక్షించాల్సి వచ్చిందని ప్రజలు వాపోయారు ,డిప్యూటీ డిఎంహెచ్ఓ సమక్షంలోనే వైద్యాధికారి సిబ్బంది వాగ్వాదానికి దిగారు.ఇద్దరు అధికారులు వాగ్వాదానికి దిగి అరుపులు విన్న ప్రజలు మిన్నకుండిపోయారు .భవనానికి తలుపులు వేసిన దృశ్యాలను ఫోటో తీయడానికి విలేకరులు ప్రయత్నించగా సిబ్బంది అడ్డుకొని వారించారు.ఏది ఏమైనప్పటికి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వైద్యాధికారులు ముందుగా ప్రజలకు వైద్య చికిత్స అందించి సమావేశాన్ని తర్వాత నిర్వహించుకున్న పరవాలేదని ప్రజలు అంటున్నారు.

నేటి నుండి రైతు రక్షణ కాలినడక యాత్ర

విశాలాంధ్ర - పత్తికొండ : నేటి నుండి రైతు రక్షణ కాలినడక యాత్ర చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అధిక వర్షాలు, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఎకరాకు వేరుశనగ, టమోటా, కంది, సజ్జ పంటలకు 40 వేల రూపాయలు, పత్తి, ఉల్లి తదితర వాణిజ్య పంటలకు 60 వేల రూపాయలు చెల్లించాలని కోరుతూ జిల్లాలో నేటి నుండి 20వ తేదీ వరకు నాలుగు బృందాలుగా ఏర్పడి రైతు రక్షణ కాలినడక యాత్ర చేపట్టడం జరుగుతుందని, ఆదోని నుండి ప్రారంభమయ్య యాత్రను ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, మద్దికేర నుండి ప్రారంభమయ్య యాత్రను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ , మంత్రాలయం నుండి ప్రారంభమయ్య యాత్రను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య , క్రిష్ణగిరి నుండి ప్రారంభమయ్య యాత్రను ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.వి.వి.ప్రసాద్ లు ప్రారంభిస్తారన్నారు. నాలుగు రోజులపాటు కొనసాగే యాత్రలో పార్టీలకతీతంగా రైతు సోదరులు పాల్గొని, 20వ తేదీ న కర్నూల్ కలెక్టరేట్ ముందు తలపెట్టిన మహా ధర్నా కు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష ,కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్న, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, డి హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కృష్ణగిరి : రైతాంగ సమస్యలపై మండలంలో నేటి నుండి 20తేది వరకు జరిగే రైతు కాలినడక యాత్రను జయప్రదం చేయాలని కటారి కొండ సర్పంచ్ ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కీ లెనిన్బాబు, బి. బొంతిరోళ్ల సర్పంచ్ సీపీఐ మండల సహాయ కార్యదర్శి రవి మోహన్, రైతు సంఘం నాయకులు చిన్న రంగన్న రైతులకు పిలుపునిచ్చారు. గురువారం రైతు కాలినడక గోడపత్రికలను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవీవీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ యాత్ర కటారుకొండ నుండి ఆలంకొండ, చిట్యాల, కోయిల కొండ కంబాలపాడుకు చేరుతుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టు గిట్టుబాటు ధర కల్పించాలని అక్టోబర్ లో అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పాదయాత్ర చేపట్టమన్నారు. మండల రైతులు, కార్యకర్తలు యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.సీపీఐ నాయకులు గోపాల్,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

పల్లవి: -రండి రో రైతన్న రైతు సంఘం పిలుస్తుంది
రండి రో రైతన్న
చరణం: - పత్తికి రేటు ఉందని పత్తి పంట ఎక్కువేస్తే
అరకొర వర్షాలకు ఆరుసార్లు నాటినాము
పైరు ఎత్తు పెరిగింది పైరు పచ్చగా ఉంది
నకిలీ విత్తనాలతోటి పూతకాయ రాలేదు
"రండిరో"
చ:- తల్లి చేయని మేలు ఉల్లి చేస్తుందని
అప్పులు తీరునని తిప్పలన్ని తప్పునని
ఉల్లినాటి వేద్దామని ఊరంతా అనుకున్న
రేటు మంచిగా ఉందని ఊరంతా వేసినం
అధిక వర్షాలతోటి పంట నష్టపోయింది
చ::- ఎకరానికి ఉల్లి నాటు పదివేలు అయింది
గ్రోమోర్ ఎరువులకేమో 20,000 అయింది
మూడుసార్లు కలుపుకేమో 30,000 అయింది
ఉల్లిగడ్డ పెరిగేటందుకు 20,000 అయ్యింది
60 వేలు ఖర్చు పెడితే 6000 రాలేదు
"రండిరో"
చ:- గుంటూరు మార్కెట్లో మిర్చి రేటు పలుకుతుంది
వేసిన మిరప పైరు వేరు కుళ్ళు తెగులు వచ్చే
రసం పీల్చుపురుగులతో పైరు ముడత వచ్చింది
మూలిగేటి నక్క మీద తాటికాయ పడ్డట్టు.
"" "రండిరో"
చ:- కర్నూలుకు పోదాము కలెక్టర్ ని కలుద్దాం
కష్టాలు చెప్పుదాము కడితేర్చని అడుగుదాం
నష్టపోయిన రైతులకు పంట నష్టం ఇవ్వాలని
బ్యాంకు రైతు రుణ అలను రద్దు చేయమంటుంది
రైతు బాధ చూడలేక రైతు సంఘం కదిలింది.

రచన కామ్రేడ్ పి.రామచంద్రయ్య
ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు

హైవేలో అర్ధరాత్రి హర్యానా దొంగలు పోలీసులపై కాల్పులు

విశాలాంధ్ర-కర్నూల్ క్రైమ్ : నగరంలోని బాలాజీ నగర్ లో ఉన్న ఏటీఎంను చోరీ చేయడానికి హర్యానా దొంగలు విఫలయత్నం చేశారు. ఎటుకెళ్ళకు పోలీసులకు చికారు పోలీసుల కథనం మేరకు మంగళవారం అర్ధరాత్రి హర్యానా కు చెందిన ఐదుగురు దుండగులు ఒక కంటైనర్ లో కర్నూల్ కు వచ్చి నేషనల్ హైవే కి దగ్గర్లో ఉన్న బాలాజీ నగర్ లో ఉన్న ఏటీఎం లో కి చొరబడి రంపంతో కోసే ప్రయత్నం చేస్తుండగా మిగిలిన వారు బయట ఉండి గస్తీ చేస్తున్నారు ఆ సమయంలో రాత్రి ఒంటిగంటకు గస్తీ తిరుగుతూ కర్నూల్ తాలూకా అర్బన్ ఎస్సై బాల నరసింహులు క్యూఆర్ వాహనంలో బాలాజీ నగర్ కు వచ్చారు. ఏటీఎం బయట ఉన్న వ్యక్తిని చూసి అనుమానంతో వారి దగ్గరికి వస్తుండగా దుండగులు అప్రమితమై తప్పించుకోని పారిపోయారు. ముగ్గురు కంటైనర్ లోకి ఎక్కి డోన్ వైపు వెళుతుండగా ఎస్సై వాహన డ్రైవర్ హెూంగార్డు రవి వారిని వెంబడించి నాలుగు గంటల పాటు వేటాడి ఇద్దరు దుండగులను, కంటైనర్ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా హర్యానాకు చెందిన తాహెర్ ముస్తఫాలుగా గుర్తించారు. కంటైనర్ ఎవరిది మీరు మార్గమధ్యలో నేరాలకు పాల్పడ్డారా నేర చరిత్ర ఉందా తదితర వివరాలు సేకరిస్తున్నారు. క్లూస్ బృందం పలుచోట్ల దొంగల ఆధారాలను సేకరించి డిఎస్పి వెంకట్రామయ్య సిఐ.ఎస్ఐలు ఘటన స్థలానికి చేరుకొని మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. హెూంగార్డ్ సిఐ చాకచక్యంగా బెంగళూరు హైవేలో దొంగలు పట్టుకోడానికి సాహసం చేశారు. దుండగులు కాల్పులు జరుపుతున్న భయపడకుండా వారిని వెంబడించి వేటాడుతూ ముందుకెళ్లారు. హెూం గార్డు డ్రైవర్ రవి అందర్నీ అప్రవితం చేశాడు.మంగళవారం రాత్రి ఒంటిగంట నుంచి బుధవారం తెల్లవారుజామున 5 గంటల వరకు హైవే మొత్తాన్ని జల్లెడ పట్టారు. నాలుగో పట్టణ సిఐ శంకరయ్య, హైవే గస్తి హెూంగార్డు నాగరాజు, పులిందకొండ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగరాజు, కలిసి చాకచంగా ఇద్దరు దుండగలను పట్టుకున్నారు. 1:00 మంగళవారం రాత్రి ఒంటిగంటకు గస్తీ నిర్వహిస్తున్న కర్నూలు తాలూకా అర్బన్ ఎస్ఐ నరసింహులు క్యూఆర్టి వాహనంలో బాలాజీ గారికి వచ్చారు. 1:10 పోలీసుల రాకను గమనించి ఏటీఎం కేంద్రంలో ఉన్న ఇద్దరు దుండగులు సమీపంలో కంటైనర్ లో ఉన్న నలుగురు డోన్ వైపు వెళ్లారు. 1:15 అప్రమితమైన క్యూఆర్టి వాహన డ్రైవర్ హెూంగార్డు రవి కంటైనర్ను వెంబడించారు మరోవైపు ఉలిందకొండ పోలీసులకు అప్రవితం చేశారు. 1:25 గుత్తి పెట్రోల్ బంక్ వద్ద చేరుకోగానే దుండగలు తుపాకీ కాల్పులు జరిపారు అయినా సరే భయపడకుండా వెంబడించారు. 1:45 తడకనపల్లి క్రాస్ వద్ద ఉలిందకొండ పోలీసులు కంటైనర్లను ఆపే ప్రయత్నం చేయగా దుండగులు దూసుకుని వెళ్లిపోయారు. 1:55 చిన్నటేకూరు వద్ద కంటైనర్ ఆపి పొలాల్లోకి పారిపోయారు.బుధవారం తెల్లవారుజామున 4:302:00 గంటల నుండి 4:30 గంటల వరకు ఆ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేశారు ఉలిందకొండ క్రాస్ వద్ద కర్నూలు 4పట్టణ ఎస్ఐ శంకరయ్య వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి కాలికి ఉన్న బురదను చూసి అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా పరారయ్యాడు. 5:00 దుండగుల కోసం గాలిస్తున్న హైవే గస్తి వాహన హెూంగార్డ్ నాగరాజు ఉలిందకొండ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగరాజు సిఐతో కలిసి కొట్టం కళాశాల మసీదు వెనక భాగంలో వెళ్లారు. అక్కడ పొదల్లో దాక్కున్న ముగ్గురిని గుర్తించారు.వారిలో పారిపోతున్న ఇద్దరిని పట్టుకున్నారు మరో దుండగుడు సిఐపై దాడికి ప్రయత్నించి పారిపోయాడు. ఏటీఎంలను దోచుకోవడంలో హర్యానా దొంగలు సిద్ధహస్తులు 2021ఆగస్టులో చివర్లో ఎస్బిఐ ఎటిఎంలో ఏకంగా 65.61 లక్షలు తిరస్కరించారు. తర్వాత నన్నూరు, కర్నూల్లోనూ పలుమార్లు ఏటీఎంలో చోరీకి ప్రయత్నించారు. వీరి వద్ద మద్యం సీసాలు చికెన్ పకోడా గ్యాస్ కట్టర్ ఇతర ఉపకరణాలు ఉన్నాయి. ఇందులో ఇద్దరు నేరస్తులు కరుడుగట్టిన నేరస్తులని సమాచారం.

కాలేజీల్లో విద్యార్థులే స్వీపర్లు

విశాలాంధ్ర - హొళగుంద : ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గురువారం విద్యార్థులే బండలో పై ఉన్న కసువును ఊడ్చి బండలను శుభ్రపరిచారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని బండలపై తినడం వల్ల పడిన మలినాన్ని ఎత్తి శుభ్రం చేసే స్వీపర్ లేకపోవడం వల్ల విద్యార్థులే స్వయంగా పొరక పట్టుకొని కసువును ఊడ్చి ఎత్తివేశారు. విద్యార్థులు మాట్లాడుతూ ఉదయం పూట స్వీపర్ వచ్చికసువును చిమ్మి వెళ్లిపోతుందని మధ్యాహ్నం పూట రాదని తామే ఈ పని చేస్తున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించినప్పటికీ విద్యార్థులకు బండలు శుభ్రపరచడం పని చేయడం పట్ల ప్రజలు ఆవేదనకు గురయ్యారు. కాలేజీ ప్రిన్సిపాల్ డేవిడ్ను సంప్రదించగా రోజు కాలేజీ భవనాలను స్వీపర్ శుభ్రం చేస్తుందని మధ్యాహ్నం పూట విద్యార్థులు తాము కూర్చోవడానికి బండలను ఊడ్చుకుంటారని తెలిపారు.

మహనీయుల త్యాగాలు...మరువ లేనివి

విశాలాంధ్ర - కర్నూలు రూరల్ : రాష్ట్ర ఐక్యత కోసం త్యాగం ఒకరు, మరొకరు దేశ ఐక్యత కోసం కృషి చేసిన మహనీయుల త్యాగాలు మరువలేనివని కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం. సుధాకర్ బాబు అభిప్రాయ పడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 72వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో అధ్యక్షత వహించిన సుధాకర్ బాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి యైన మహాపురుషుడు అనీ, అలాగే భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడిగా నెహ్రూ మంత్రివర్గంలో హెూం శాఖా మంత్రిగా ఉప ప్రధానిగా పదవులు నిర్వహించారని తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీలు సి అశోక రత్నం దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్, బీసీ సెల్ అధ్యక్షులు న్యాయవాది బి మద్దిలేటి,డిసిసి కార్యదర్శి అభి నాయుడు సిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు ఉండవెల్లి వెంకటన్న ,ఎం సౌల్, రాజు ,బివి సుబ్రహ్మణ్యం, సాంబ శివుడు, గిరిధర్, హరికుమార్, ఎజాస్ అహ్మద్ కేశవరెడ్డి ఐఎన్టియుసి నాయకులు మద్దిలేటి గిరిధర్ గోవిందు మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్. ప్రమీల, సారమ్మ, వెంకట లక్ష్మి, ప్రభావతి, అరుణ, ఎల్లమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-వెల్దుర్తి : నూతన ఎస్సైగా పి.చంద్రశేఖర్ రెడ్డి కోయిలకుంట్ల నుండి బదిలీపై వెల్దుర్తి ఎస్సైగా శుక్రవారం 10వ బాధ్యతలు చేపట్టారు. ఎస్సై మాట్లా డుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెల్దు ర్తికి రావడం జరిగిందని అన్నారు. అదేవి ధంగా గ్రామాల్లో మట్కా పేకాట గుట్కా శాంతిభద్రతలకు హాని కలిగిస్తే చట్టపం ్మైన చర్యలు తీసుకుంటామని అన్నారు గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే ఎలాంటి వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్సై రామ్మోహన్ రెడ్డిని సీఐ యుగంధర్ సమక్షంలో ఘనంగా సన్మానం చేసి చేశారు.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు మండలం ఏ గోకులపాడు గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ముఖ్య అతిథిలుగా హాజరై,అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.పాణ్యం శాసనసభలు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాల్లో ఇంటి స్థలం లేని వారికి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేశామన్నారు. కల్లూరు మండల జడ్పీటీసీ ఆల ప్రభాకర్ రెడ్డి,ఎంపీపీ శారద,గోకులపాడు సర్పంచ్ గిడ్డమ్మ,ఎంపీటీసీ నాగమ్మ,కల్లూరు తహశీల్దార్ టీవీ రమేష్ బాబు, కర్నూలు మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి,గోకులపాడు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, మధుసూదన్,గోవర్ధన్ రెడ్డి,శంకర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,విక్రమ సింహా రెడ్డి,హనుమంతు రెడ్డి,సుధాకర్ రెడ్డి,మహేశ్వర రెడ్డి,ఇంకా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు,సంభందిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తా

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : కర్నూల్ నగరంలోని 40వ వార్డు 103,104,105 సచివాలయం పరిధిలో ఉన్న కాలనీలో డ్రైనేజీ లేనిచోట ఇబ్బందులు పడుతున్న ఏరియాలను అధికారులతో కలిసి పర్యటించారు వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ విక్రమ్ సింహారెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు వెంటనే పరిస్థితి ఎందుకు కృషి చేస్తానన్నారు. ఎస్బిఐ మెయిన్ రోడ్,ఆర్చ్ లైన్, మమతా నగర్, సుబ్బారావు కాలనీ నాసర్ మసీద్ వెనక రోడ్డు ఈ ఏరియాలో త్వరగా డ్రైనేజీ పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఏఈ రసూల్ అమినిటీస్ సెక్రటరీస్ ఖాసీం జ్యోతిక,మెలినా కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే లక్ష్యం



విశాలాంధ్ర - పత్తికొండ : నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. గురువారం పట్టణంలోని ఆంజనేయ నగర్, యశోద గార్డెన్ కాలనీ లో 20లక్షల రూపాయల మండల గ్రాంట్ నిధులతో పూర్తయిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని తమ ప్రభుత్వం వచ్చాక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని అనేక కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. సర్పంచ్ కొమ్ము దీపిక, ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, నాయకులు బాబు రెడ్డి, పల్లె ప్రతాప్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కారం నాగరాజు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

భూమి రీ సర్వే ను పకడ్బందీగా చేపట్టాలి

విశాలాంధ్ర-కృష్ణగిరి : భూముల రీసెర్వెను పకడ్బందీగా చేపట్టాలని పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిట్యాల రెవిన్యూ గ్రామంలో భూమి రి సర్వే ను ఆయన పరిశీలించారు. ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన భూమి రీ సర్వే ను జాగ్రత్తగా చేయాలని అధికారులకు ఆయన సూచించారు. రైతులకు పొలము గట్ల హద్దులను చూసి సర్వే చేయాలని ఆయన అన్నారు. రికార్డు ఆధారంగా గ్రామంలో ఉండే హెక్టార్ల భూమికన్నా ఎక్కువగా ఉండే భూమిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మిగులు భూములకు సంబంధించిన వివరాలను గుర్తించాలన్నారు. అన్ని గ్రామ రెవెన్యూ పరిధిలో భూమి రి సర్వే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వాగు, వంకలు, కొండలు, గుట్టలు సంబంధించిన వాటిని అలాగే అదనంగా ఉండే భూమిని గుర్తించి తొలగిస్తామని ఆయన తెలిపారు. ముందుగా ఆయన కృష్ణగిరి తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల సమావేశం నిర్వహించారు. తాసిల్దార్ పురుషోత్తం, డిప్యూటీ తాసిల్దార్ ఈ కార్యక్రమంలో వీఆర్వో అయ్యన్న, సర్వే అధికారులు రైతులు ఉన్నారు.